
# నాకీ అనుభూతి

**-ఇమంది రామారావు**



సుజాతలో నాకు నచ్చిన గుణం ముఖంమీదే మాట్లాడేస్తుంది. డిప్లొమెసీ అసలు తెలీదు. అలాగని అనాలోచితంగా మాట్లాడుతుందా అంటే అదీ లేదు. పొగరు, ఈగో సుజాత రూపంలోనే వుందేమో అనిపిస్తుంది అప్పుడప్పుడు.

సుజాత నాకు ఎప్పటికీ అర్థంకాని చిక్కు ప్రశ్న.

ప్రతిరోజూ ఎప్పటికప్పుడు సుజాతతో తెగతెంపులు చేసుకుందామనుకుంటాను. అలాగని ఒక్క క్షణం చూడలేకపోతే జీవితంలో ఒక అమూల్యమయిన క్షణం అపురూపమయిన క్షణం మిస్సయినవాడ్ని అవుతానన్న భయం.

సుజాత పరిస్థితి నాకు తెలీదుగానీ నా పరిస్థితి ఇది.

సుజాత జ్ఞాపకాల్ని భగ్నం చేస్తూ ఫోను మ్రోగింది.

తీసాను.

సుజాత గొంతే!

''ఏం చేస్తున్నారు?''

''మీతో మాట్లాడుతున్నాను''

''కుళ్లు జోకులు తర్వాత. ఏం చేస్తున్నారు?'' అంది. అసలే తీయని గొంతు. మరింత శృతి పక్వంగా, భావయుక్తంగా కనిపించిందామె గొంతులో.

''ఏం చేయమంటారో చెప్పండి'' అన్నాను జోకేసినట్లు ఫీలయ్యి.

''హుసేన్‌సాగర్‌లో దూకండి'' అంది.

''నాకు ఈతొచ్చు. ఏదయినా మంచి కోరిక కోరుకోండి అటో ఇటో తేలిపోవాలి''

''హుస్సేన్‌సాగర్‌లో దూకితే మీరు తేలిపోరు. మునిగిపోతారు''

''నేను బుద్దుడ్ని కాను. పైకొస్తున్నవాడ్ని. పైకి రావడం నాకు తెలుసు''

''నాతో ఇలా కబుర్లు చెప్పకపోతే ఎంచక్కా తెలుగు సినిమాలకి మాటలు రాయకూడదూ?''

''అంత బూతులు మాట్లాడుతున్నానా?''

ఈసారి సుజాత సన్నగా నవ్వింది. హాయిగా ఉంది. మనసంతా గాల్లో తేలిపోయినట్లనిపించింది ఒక్క క్షణం.

''సరే మీతో మాట్లాడ్డం నాది బుద్ది తక్కువగాని మీరు వెంటనే బయలుదేరి రండి''

''ఎంతసేపట్లో?''

''అరగంటలో ఇక్కడుండాలి''

''ఆలస్యమైతే?''

''నాకు మండుతుంది.'' ఫోను పెట్టేసింది టక్కున.

టైము చూసుకున్నాను. ఆరుగంటలయింది.

వెంటనే డ్రెస్సప్ అయి బయలుదేరాను.

ఆరున్నరయ్యింది.



**అడల్ట్స్ ఓన్లీ!**

సుజాత ఇంటి తలుపులు తెరుచుకుని వున్నాయి.

''వెల్‌కమ్ డియర్'' అంది.


''థాంక్యూ''

''ఫార్మాలిటీస్ అంటే నాకు ఒళ్లు మంట''

''ఎంత మంటయినా చల్లార్చేస్తానుగానీ నన్ను పిలిపించిన కారణమ్స్?'' అన్నాను.

సుజాత అందగత్తె అని చెప్పడం పున్నమి వెన్నెల చల్లగా వుంటుందని చెప్పడమే అవుతుంది.

నాకిష్టమయిన చందనం కలర్ చీర అదే రంగు బ్లౌజ్ వేసింది. చక్కగా జడ వేసుకుంది. ఆ జడ ఆమె ఎత్తయిన ఎదమీద జారిపడేలా వేసుకుంది.




''అబ్బా! ఎంత ముద్దొస్తున్నారో?'' అన్నాను.

''ఆ...ఆ! ఎక్స్‌ట్రా వద్దు. బుద్ధిగా నేను చెప్పింది వినండి'' అంది.

''ఊఁ... చెప్పండి. కళ్లు మూసుకుని వింటాను''

''అదేం ఖర్మ?''

''కళ్లు తెరిస్తే మీ అందం కదిలిస్తుంది. పిచ్చివాడ్ని అయిపోతాను. ఆ తర్వాత చాలా చాలా ఆశలు పుడతాయి. మీరు తిడతారు. మనం మంచి ఫ్రెండ్స్ కదా. ఫ్రెండ్లీగానే వుందాం''

''సరే బుద్ధిగా కళ్లు మూసుకునే వినండి''

''నేను మద్రాస్ వెళ్లిపోతున్నాను'' అంది.

''ఏదయినా కేంపా?'' కేజువల్‌గా అడిగాను.

''ఛీ ఛీ! పర్మినెంట్‌గా. అక్కడ మా అబ్బాయికి ఐఐటి సీటు దొరికింది. ఇక్కడ నేను అక్కడ వాడు హాస్టల్లో వుండడం నాకిష్టంలేదు. వాడ్ని నేను చూసుకోవాలి. అందుకనే ఈ నిర్ణయం తీసుకున్నాను''

చెప్పొద్దూ ఈ మాట నాకు ఆశనిపాతంలా అనిపించింది. ఒక్క క్షణం స్తబ్దుగా వుండిపోయాను.

''ఏమిటలా అయిపోయారు?'' అంది నవ్వి. అలా నవ్వితే హాయిగా వుంటుంది. పెదవుల మీద తేనె పలచగా పరచినట్లనిపిస్తుంది.

''ఏం కాలేదు. ఎప్పుడెళ్లిపోతున్నారు?'' అన్నాను. మాట సరిగ్గా బయటకి రావడంలేదు. నా గొంతులో తడారిపోయింది.

''అదే ఆలోచిస్తున్నాను. మనం మంచి ఫ్రెండ్స్‌గా కలిశాం. ఒకరి కష్టసుఖాలు మరొకరు పంచుకున్నాం. సిన్సియర్ ఆత్మీయుడు అనిపించారు. అందుకే నాక్కూడా కొంచెం లోలోపల ఎక్కడో ఫీలింగ్ వుందనుకుంటాను'' అంది.

''సరే. మీరిక్కడ వుండి బాబుని చదివించడానికి వీలుండదా?'' అన్నాను.

''ఇక్కడ వుండి నేనేం చేయాలి. ఈ ఊళ్లో మా బంధువుల సంగతి మీకు తెలుసుకదా. రాబందుల్లా పొడుచుకు తినేస్తారు. నాక్కూడా ప్లేస్ మారితే కొంత రిలీఫ్‌గా వుంటుందనిపించింది. మావారు మాకు బాగా అలవాటు చేసేసారు. ట్రాన్స్‌ఫర్ అయినప్పుడల్లా మేం ఇక్కడ ఇరుగుపొరుగువార్ని, ఫ్రెండ్స్‌నీ వదిలి వెళుతున్నప్పుడు కొంచెం బాధనిపించేది. ఆ తర్వాత మామూలైపోయేది'' తొలి అనుభవాలను చెప్పింది.

మా ఇద్దరి మధ్య మౌనం.

''ఇలా పప్పుసుద్దల్లా మొద్దావతారంలా కూర్చోవడం కోసం నిన్ను రమ్మనలేదు. ఏమయినా తీయగా కబుర్లు చెప్పు''

''మీరే చెప్పండి'' అన్నాను యాంత్రికంగా.

''నేను వెళ్లిపోతే ఏం చేస్తారు?''

''చెక్క భజన చేస్తూ కూర్చుంటాను'' అన్నాను.

''ఇదిగో నాకు చిర్రెక్కుతుంది. సీరియస్‌గా అడుగుతున్నాను. చెప్పు ఏం చేస్తావ్?'' నాపట్ల వున్న చనువుకొద్దీ గట్టిగా కుదుపుతూ అడిగింది.

కరెంట్ షాక్ కొట్టినట్టు ఫీలయ్యాను.

ఏదో చలనం బయలుదేరింది. ఎక్కడో అలజడి.

''బుంగమూతి పెట్టావెందుకు రాజా? బీ హాపీ'' అంటూ బుగ్గమీద గట్టిగా ఒక ముద్దిచ్చింది.

అంతే!

నాలో అణువణువూ వేడి రాజుకుంది. అలా వంగి ముద్దు పెట్టుకున్నప్పుడు ఆమె ఎత్తయిన ఎద సంపద నా భుజాలమీద ఆన్చి అలా అతుక్కుని కాస్సేపు వుండిపోయింది.

ఏసి రూమ్ అయినా ముచ్చెమటలు పోస్తున్నాయి ఇద్దరికీ. ఇద్దరి పరిస్థితి అదే.

''సుజీ! అయ్ వాంట్... అయ్ వాంట్...'' అంటూ ఆగిపోయాను.

''భయపడేవాళ్లంటే నాకసహ్యం. వాట్ డు యూ వాంట్?'' అడిగింది.

''స్వీట్ కిస్ ఫ్రమ్ యూ'' అన్నాను చిన్నగా చెవిలో.

''ఇచ్చానుగా'' అంది తీయగా హస్కీగా.

''అది కాదు'' అంటూ ఆమె పెదవులకు నా పెదవులు ఆన్చాను. నాకుగా నేను ఆమె పెదవుల్ని అందుకోవడం నాకిష్టంలేదు. ఆమె తీసుకోవాలి. ఆమే ముద్దు పెట్టుకోవాలి. ఆమె ఆ ఆనందాన్ని ఆస్వాదించగలగాలి. అదీ నా కోరిక.

''ఏదీ'' అంటూ నుదురు మీద ముద్దు పెట్టింది. నా కళ్లల్లోకి చూస్తూ కిసుక్కున నవ్వింది. అలా నవ్వుతుంటేనే భలే అందంగా వుంటుంది. ముఖంలో కోటి ప్రభల వెలుతురు కనిపిస్తోంది అంటారు ఇదేనేమో. వెంటనే చటుక్కున పెదవులు అందుకోవాలనుకున్నాను. ఊహూ! తనే కిస్ చేయాలి. అదే నా నిరీక్షణ.

''సుజీ! నీకిష్టంలేదా?'' అడిగాను.

ఏం మాట్లాడలేదు.

''మౌనం అర్ధాంగీకారం కాదుకదా!'' అన్నాను చిన్నగా.

మళ్లీ అదే మౌనం. మా ఇద్దరి మధ్య ఉచ్ఛ్వాస నిశ్వాసాలు లయబద్ధంగా వినిపిస్తున్నాయి.

''సుజీ! సుజీ!.. ప్లీజ్ అయ్ వాంట్ స్వీట్ కిస్'' అన్నాను.

పెదవులు దగ్గరగా ఆన్చింది.

ఆగలేకపోయాను. గట్టిగా కౌగలించుకుని గాఢంగా ముద్దు పెట్టుకున్నాను. నన్ను గట్టిగా వాటేసుకుంది.

స్వర్గద్వారాలు తెరవడం అంటే ఇదేనేమో. ఎక్కడ తేలిపోతున్నానో నాకు గుర్తులేదు.

పెదవులు అందుకున్నాను. ఆమె పెదవుల మాధుర్యం ...

## A జోక్స్

**తలుపులు**

''పక్కింటి ఇందుమతి స్నానం చేస్తుంటే... బాత్‌రూమ్ కన్నంలోంచి చూశారట! ఏంటా పని?'' అడిగింది భార్య. ''ఏం చేయ మంటావు? తలుపులు మూసున్నాయి మరి'' చెప్పాడు భర్త.

**-చందూ వంశీ (నంద్యాల)**

**ఆకర్షణ**

''అసలు నాలో నిన్ను ఆకర్షించిందేమిటి రవీ?'' అడిగింది సుమలత.

''తడిమి చూస్తేగానీ చెప్పలేను సుమా!'' పరవశంగా చెప్పాడు రవి.

**-శ్రీనివాస్ వల్లాల (విఠలాపురం)**

అమృతం అని చెబితే అది తక్కువే అవుతుంది. భాషకందని అపురూపమయిన భావన అది.

మధువులు జుర్రుకుంటున్నాను.

అరమోడ్పు కన్నులతో ఎంత ముగ్ధలా ఇమిడిపోయిందో అలా నాలో సగమయి అతుక్కుపోయింది.

★★★

బెడ్‌మీదకు వాలిపోయాం.

నన్ను గాఢంగా పెనవేసుకుని వాటేసుకుంది. ఆ కౌగిలిలో పొందిన ఆనందం అంతా ఇంతా కాదు. ఊరిస్తున్న పెదవులు మురిపెంగా కన్పిస్తున్నాయి. మళ్లీ అందుకున్నాను. తనివితీరా అధరామృతాన్ని గ్రోలుతున్నా అందిస్తూనే వుంది. ఈ చరాచర సృష్టిలో శృంగారానికి ఇంత ప్రాధాన్యత వుంటుందని ఇంత గొప్ప అనుభూతిని అందిస్తుందని నాకు తెలీదు. తెలిస్తే ఏనాడో పెళ్లి చేసుకునేవాడ్ని. ప్రేమ పిచ్చి పెళ్లి గిల్లీ జాంతానై అనుకునే తత్వం నాది.

కానీ ప్రేమ వుంది.

ప్రేమలో పిచ్చి వుంది.

ఆ పిచ్చిలో అవ్యక్తమయిన ఆరాధన వుంది.

ఆ ఆరాధనలో అనంతమయిన ఆత్మ నివేదనం వుంది. ఎంత గొప్ప అనుభూతి.

పసిపాపలా నా గుండెలమీద వాలిపోయింది.

కనుబొమలమీదా, నుదురుమీదా, బుగ్గలమీదా, చుబుకంమీదా, గొంతుమీదా... ఒక్క చోటేమిటి నన్ను సవాల్ చేసిన ప్రతి అందం మీద నా ముద్దుని ముద్ర వేశాను.

తాను ప్రతిఘటించలేదు.

''సుజీ... నాక్కావాలి'' అన్నాను చెవిలో.

తను వెచ్చని నిట్టూర్పు విడిచింది. అగ్గిసెగల్లా అనిపించింది. ఆపాదమస్తకం కంపించుకుపోతున్నాం. ఎవరెవరో తెలీని స్థితిలో ఒకటిగా పెనవేసుకుపోయాం.

'ఏ సగమేదో తెలియని మన తొలి కలయికలో నవమినాటి వెన్నెల నీవు' అంటూ హస్కీగా ఆమె చెవిలో పాట పాడాను.

ఆమె పెదవులు వణుకుతున్నాయి.

తొణక్కుండా నా పెదవుల మధ్య బంధించి అతుక్కుపోయాను. క్షణాలు...నిముషాలు... గంటలు రసైక ప్రపంచంలో మమైక్యంగా మైమరచిపోయాం. తనివితీరా కరిగిపోయాం.

జన్మజన్మలకూ విడిపోని బంధంగా నిలిచిపోవాలని నేను నమ్ముకున్న దేవుడ్ని ప్రార్థించాను.

'గడియైనా నను విడిచిపోకుమా, ఎగసిన హృదయం పగులనీకుమా' అంటూ పాట'చెవిలో పాడాను.

తాను మురిసిపోయింది.

తృప్తిగా నా కళ్లమీద ముద్దు పెట్టుకుంది.

★★★


ఉదయం లేవగానే కాఫీ టీపాయ్ మీద సిద్ధంగా వుంది. పైన మూత పెట్టి వుంది.

సుజాత ఇంట్లో అప్పుడప్పుడూ పడుకోవడం నాకు అలవాటేగానీ ఈ అనుభవం కొత్త.

ఈ అనుభూతి కొత్త.

తనివితీరని కోరికలతో కళ్లు తెరిచి చూసేసరికి సుజాత తలంటిస్నానం చేసి ముగ్ధలా కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటోంది.

''అవునూ... నేను బెడ్‌మీద కదా పడుకున్నాను. సోఫాలో వున్నానేమిటి?''




''బెడ్‌మీద మీరెందుకు పడుకుంటారు?''

''నేను సోఫాలో... మీరు బెడ్‌మీద''

''యస్! ఎగ్జాట్లీ. నేను బెడ్‌మీద మీరు సోఫాలో'' తేలిగ్గా నవ్వింది.

అలా నవ్వుతున్నప్పుడు ఆమె పెదవులమీద నా పంటిగాటు కనిపించింది.

''నో...నో... మనం చాలా దగ్గరయ్యాం. మనం..మనం''

''రాజా! పిచ్చిగా ఆలోచించి బుర్ర పాడు చేసుకోకు. నువ్వు కిస్ అడిగావు. నిజానికి నేను కిస్ ఇవ్వకూడదు. కిస్ ఇచ్చినంత మాత్రాన పాతివ్రత్యం పోతుందని నేను అనుకోను. వియ్ ఆర్ ఫ్రెండ్స్. చాలా మంచి స్నేహితులం. స్నేహితుల మధ్య ఆ ఒక్క అనుభవమే వుండాలనుకోవడం ఫూలిష్‌నెస్. సిన్సియర్‌గా నాతో ఫ్రెండ్షిప్ చేసారు. నేనూ సిన్సియర్‌గా ఫ్రెండ్షిప్ చేసాను.''

''మరి ముద్దు?'' అన్నాను నిద్ర మత్తు వదిలిపోయింది.

''నేనే ఇచ్చా. అయిదు నిముషాలు, పది నిముషాలు కాదు రెండు గంటల పదిహేను నిముషాలు. నువ్వు గాఢ నిద్రలోకి జారుకున్నంత వరకు నా పెదవుల్ని అంటి పెట్టుకునే వున్నావు'' తీయగా నవ్వింది.

''మరి ఎందుకు ఏక్సెప్ట్ చేయలేదు?'' ఒక్కసారి భూమీ ఆకాశం కలసి గిర్రున తిరుగుతున్నట్లనిపించింది.

''అంతవరకే! అంతవరకే ఏక్సెప్ట్ చేయడం నీకూ నాకూ మర్యాద. అది దాటితే హద్దులు మీరినవారవుతాం. నిజమైన స్నేహితులుగా మనం నిలిచిపోవాలి. అందుకోసమే మనం ఇలా...ఇలాగే వుండిపోదాం. మద్రాసు వస్తే కలవండి. బయటెక్కడా వుండొద్దు. అండర్‌స్టాండ్'' అధికారికంగా ప్రశ్నించింది.

తలూపాను.

''ఇప్పుడిప్పుడే జీవితంలో పైకొస్తున్నావు. నువ్వింకా ...ఇంకా పైకి రావాలి. గొప్పవాడివి కావాలి. నిన్ను చూసి నా రాజా అని సగర్వంగా ఫీలయ్యేంత ఎత్తుకి ఎదగాలి. ఓకే''

తలూపాను. అచేతనంగా వుండిపోయాను.

''నువ్వెప్పుడూ అంటూండేవాడివి. మీ పెదవులు తేనెలారబోసుకున్నట్లు వుంటాయని. జీవితంలో ఒక్కసారి పవిత్రంగా ఆ పెదవులు అందుకుంటే చాలని. అందుకోసమే... నీ కోరిక తీర్చడం కోసమే... నాకిష్టం లేకపోయినా నీతో సహకరించాను. ఓకే''

ఒక్కో ప్రశ్న ఒక్కో బాంబు పేలుతున్నట్లనిపించింది.

సమాధానం చెప్పే స్థితిలో లేను.

''రాజా! ఈరోజే నా ప్రయాణం. ఈవినింగ్ ఫ్లైట్‌కి ఎయిర్‌పోర్టుకొచ్చి సెండాఫ్ ఇస్తావుకదూ?''

ప్రతిమలా అయిపోయాను.

ఈవినింగ్ ఫ్లైట్‌లో సుజాత వెళ్లిపోయింది. టాటా చెబుతూనే వున్నాను.

నాకు అర్థం కాని విషయం.

రాత్రంతా ఇద్దరం ఒక్కటై మన్మథ సామ్రాజ్యంలో విహరించాం. ఆ విషయం తనకు తెలుసు. ఎందుకు చెప్పలేదు. నాకు తెలుసు. నేనెందుకు చెప్పలేకపోయాను. ఇది భ్రమా కాదు... నిజం. కొన్ని నిజాలు భ్రమల్లాగే వుండిపోతేనే అందులో అనంతమయిన జీవన మాధుర్యం అనుకుంటాను.

★

ప్రేమలో పిచ్చి వుంది. ఆ పిచ్చిలో అవ్యక్తమయిన ఆరాధన వుంది. ఆ ఆరాధనలో అనంతమయిన ఆత్మ నివేదనం వుంది. ఎంత గొప్ప అనుభూతి. పసిపాపలా నా గుండెల మీద వాలిపోయింది. కనుబొమలమీదా, నుదురు మీదా, బుగ్గలమీదా, చుబుకంమీదా, గొంతుమీదా... నా ముద్దుని ముద్ర వేశాను.